ChimataMusic.com
Patha Patala Parnasala

# మబ్బే మసకేసిందిలే.. పొగమంచే తెరగా నిలిసిందిలే

చిత్రం: వయసు పిలిచింది (1978)

పాడినవారు: బాలు

సంగీతం: ఇళయ రాజా

గీత రచయిత: ఆరుద్ర

---

పల్లవి:

హే.. ముత్యమల్లే మెరిసిపోయే మల్లెమొగ్గా

అరె.. ముట్టుకుంటే ముడుసుకుంటావ్.. ఇంత సిగ్గా!

మబ్బే మసకేసిందిలే.. పొగమంచే తెరగా నిలిసిందిలే

ఊరూ నిదరోయిందిలే.. మంచిసోటే మనకు కుదిరిందిలే

మబ్బే మసకేసిందిలే.. పొగమంచే తెరగా నిలిసిందిలే

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

కురిసే సన్నని వానా.. చలిచలిగా ఉన్నది లోనా

కురిసే సన్నని వానా.. చలిచలిగా ఉన్నది లోనా

గుబులౌతుందే గుండెల్లోనా

జరగనా కొంచెం.. నేనడగనా లంచం..

చలికి తలలు వంచం.. నీ వొళ్ళే పూలమంచం

వెచ్చగ ఉందామూ.. మనమూ

హే.. పైటలాగా నన్ను నువ్వు కప్పుకోవే

గుండెలోనా గువ్వలాగా ఉండిపోవే

మబ్బే మసకేసిందిలే.. పొగమంచే తెరగా నిలిసిందిలే

చరణం 2:

పండే పచ్చని నేలా.. అది బీడై పోతే మేలా

పండే పచ్చని నేలా.. అది బీడై పోతే మేలా

వలపు కురిస్తే.. వయసు తడిస్తే

పులకరించు నేల.. అది తొలకరించువేళ..

తెలుసుకో పిల్లా.. ఈ బిడియమేల మళ్ళా

ఉరికే పరువమిదీ.. మనదీ

హే.. కాపుకొస్తే కాయలన్నీ జారిపోవా

దాపుకొస్తే కోర్కెలన్నీ తీరిపోవా

మబ్బే మసకేసిందిలే.. పొగమంచే తెరగా నిలిసిందిలే

చరణం 3:

ChimataMusic.com
Palna Patala Parnasala

నవ్వని పువ్వే నువ్వు.. నునువెచ్చని తేనెలు ఇవ్వు

నవ్వని పువ్వే నువ్వు.. నునువెచ్చని తేనెలు ఇవ్వు

దాగదు మనసే.. ఆగదు వయసే

ఎరగదే పొద్దు.. అది దాటుతుంది హద్దు

ఈయవా ముద్దు.. ఇక ఆగనే వద్దు

ఇద్దరమొకటవనీ.. కానీ

హే.. బుగ్గ మీద మొగ్గలన్ని దూసుకోనీ

రాతిరంతా జాగారమే చేసుకోనీ

మబ్బే మసకేసిందిలే.. పొగమంచే తెరగా నిలిసిందిలే

ఊరూ నిదరోయిందిలే.. మంచిసోటే మనకు కుదిరిందిలే..

మంచి..సోటే మనకు కుదిరిందిలే